బీఆర్ఎస్‌లో చేరిన వారితో మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

కేసీఆర్‌తోనే అభివృద్ధి

● మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ● బీఆర్ఎస్‌లో 70 మంది చేరిక

మామడ, అక్టోబర్ 18: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర అటవీ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మండలంలోని కమల్‌కోట్, జమ్మూనాయక్ తండాలకు చెందిన 70 మంది యువకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టోకు ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే అగ్రగామిగా నిలిచాయని చెప్పారు. పార్టీ గెలుపు కోసం కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని సూచించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ హరీశ్‌రావు, సర్పంచ్ రావుల ముక్కరెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు నల్ల లింగారెడ్డి, రమేశ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నర్సారెడ్డి, సంతోష్, లక్ష్మీ నారాయణ, మహేందర్ తదితరులున్నారు.

మీకు సేవచేయమని కేటీఆర్ పంపించారు..

● సీఎం కేసీఆర్ ఆశీర్వాదం ఉంది..
● ఖానాపూర్ నియోజకవర్గ అభ్యర్థి జాన్సన్ నాయక్
● ఎమ్మెల్సీ విఠల్, జడ్పీ చైర్మన్ జనార్దన్‌తో కలిసి ప్రచారం

ఉట్నూర్, అక్టోబర్ 18: సీఎం కేసీఆర్ ఆశీర్వాదం, మంత్రి కేటీఆర్ సహకారంతో ప్రజలకు సేవ చేసేందుకు ఇక్కడికి వచ్చానని ఖానాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. మండలంలోని హెచ్కూపూర్ గ్రామంలో బీఆర్ఎస్ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్‌తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో జాన్సన్ నాయక్ మాట్లాడుతూ సమయం తక్కువగా ఉండని, కార్యకర్తలంతా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ, జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసేమే మంత్రి కేటీఆర్ జాన్సన్ నాయక్‌ను పంపించారని పేర్కొన్నారు. ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, సెర్పకి సీతారాం, కోఆప్షన్ సభ్యుడు రశీద్, మర్సకోల తిరుపతి, సుమన్‌బాయి, సలీం, దాసండ్ల ప్రభాకర్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

ఆదివాసీ మహిళా నాయకురాలు పుష్పు బీఆర్ఎస్ లో చేరారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీ అభ్యున్నతికి, అభ్యర్థి గెలుపునకు కృషిచేస్తానని తెలిపారు. అలాగే మరికొందరు యువకులు పార్టీలో చేరారు.

పుష్పారాణికి కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ విఠల్

ఓట్లెట్లడుగుతరు..

కాంగ్రెస్, బీజేపీకి అర్హతే లేదు..

● బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజల్లో సంతోషం
● జనం ఆశీర్వాదంతో హ్యాట్రిక్ విజయం ఖాయం
● మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి
● స్వగ్రామం ఎల్లపెల్లిలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

సోన్, అక్టోబర్ 18: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, 60 ఏళ్లు పాలించిన కాంగ్రెసోళ్లు ఏ ముఖం పెట్టుకొని ఓట్లడుగుతున్నారని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ప్రశ్నించారు. నిర్మల్ మండలంలోని తన స్వగ్రామం ఎల్లపెల్లిలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. మొదటిసారిగా ఎన్నికల ప్రచారానికి వస్తున్న బీఆర్ఎస్ నిర్మల్ అభ్యర్థి, మంత్రికి గ్రామస్థులు, బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. గ్రామ శివారు నుంచి గ్రామ పంచాయతీ వరకు డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు. మొదటగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితోపాటు సతీమణి విజయలక్ష్మి, కుటుంబసభ్యులు అల్లోల గౌతంరెడ్డి, దివ్యారెడ్డి, మురళీధర్‌రెడ్డి, వినోదమ్మ, సురేందర్‌రెడ్డిలు దుర్గామాత, అంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుమ్రం భీం, అంబేద్కర్ విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం సొంతింట్లో తల్లి దండ్రుల చిత్రపటాలకు పూలమాలలు వేసి మంత్రి ఆశీర్వాదం తీసుకున్నారు. ఎల్లపెల్లిలో ఓపెన్‌టాప్ జీపుపై కుటుంబసభ్యులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోతో రాష్ట్రంలో సంతోషం వెల్లివిరిసిందని చెప్పారు. గ్రామంలో పెద్ద ఎత్తున మంత్రి అల్లోలకు గ్రామస్తులు పూలవర్షాన్ని కురిపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నిర్మల్ నియోజకవర్గ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డికి కృషి చేస్తున్న ఐక్యంగా ఓట్లు వేస్తామని తీర్మానం చేశారు. ఎల్లపెల్లిలో మంత్రి అల్లోల సహకారంతో ఎంతో అభివృద్ధి జరిగిందని అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు, బీసీబంధు, రైతుబంధు, కల్యాణలక్ష్మి, షాదిముబారక్, ఆసరా పెన్షన్లు తదితర పథకాలను దరి చేరాయన్నారు. గ్రామంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తే ప్రజలందరూ కూడా బీఆర్ఎస్ పార్టీ వెంట ఉంటామని చెప్పారని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ వంద సీట్లతో హ్యాట్రిక్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నవంబర్ 2న ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఎఫ్ఏసీఎస్ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నిర్మల్ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ అల్లోల రవీందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్, డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, నిర్మల్ పట్టణాధ్యక్షుడు మారుగొండ రాము, మాజీ సర్పంచ్ భీంరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేశ్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, నాయకులు పాకాల రాంచందర్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చిత్రపటాలకు పూలమాల వేస్తున్న మంత్రి

మంత్రికి పెద్ద సంఖ్యలో స్వాగతం పలుకుతున్న ఎల్లపెల్లి గ్రామస్తులు

సాత్నాలలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలి

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ● సాత్నాలలో ఆత్మీయ సన్నాన సభ

జైనథ్, అక్టోబర్ 18: ఎన్నికల హామీలకే పరిమితమైన కాంగ్రెస్, బీజేపీలకు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మండలంలోని సాత్నాలలో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్నాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గుస్సాడీ నృత్యం, డోలు వాయిద్యాలతో మహిళాలు వీర తిలకం దిద్ది స్వాగతం పలికారు. సాత్నాల బస్టాండ్ నుంచి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ సంకేతం చూపుతూ ఉత్సహంగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ బృహత్తర పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నారన్నారు. ఆదివాసీ గిరిజనుల ఓటడిగే హక్కు కేవలం బీఆర్ఎస్ పార్టీకే ఉందన్నారు. జోడేఘాట్ అభివృద్ధి, పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనతతోపాటు ఆసిఫాబాద్ జిల్లాకు కుమ్రం భీం జిల్లాగా పేరు పెట్టింది సీఎం కేసీఆరేనని గుర్తు చేశారు. కాంగ్రెస్‌ను నమ్మొద్దని, కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మారుగూడ, మాంగూర్ల గ్రామాలకు చెందిన మతిన్, హైమద్, పార్టీ నాయకుడు గణేశ్ నాయుడు ఆధ్వర్యంలో 60 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వా రికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, లైబ్రరీ చైర్మన్ మనోహర్, ఎంపీపీలు గోవర్ధన్, ఆకుల రమేశ్, నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ లింగారెడ్డి, ఎంపీటీసీ పోరం మండలాధ్యక్షుడు పెందూర్ దేవన్న ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

● ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ● తానూర్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభం

తానూర్, అక్టోబర్, 18 : బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యాలని బీఆర్ఎస్ ముథోల్ అభ్యర్థి, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పోచమ్మ, మహాలక్ష్మి, సాయిబాబా, మల్లన్న ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, తానూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి తానూర్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు విఠల్ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో బీఆర్ఎస్ ముందుకు తీసుకెళ్తున్నదన్నారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రజలు మూడోసారి పట్టం కట్టడం ఖాయమన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్, బీజేపీ నాయకులు కల్లబొల్లి మాయమాటలతో మోసం చేసేందుకు అనేక హామీలను గుప్పిస్తారని వాటనింటినీ నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.

తానూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

బీఆర్ఎస్ పార్టీలో చేరిక

తానూర్‌తో పాటు మండలంలోని ఎల్వత్, వడ్‌గాఁవ్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడేవార్ విఠల్, ఖైంపా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జేకే పటేల్, సొసైటీ చైర్మన్ నారాయణ్‌రావుపటేల్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చంద్రకాంత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతరెడ్డి, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్, గోవింద్ పటేల్, శ్రీనివాస్‌రెడ్డి, దత్తురాంపటేల్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని గడప గడపకూ వివరించాలి

● ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి ● మంత్రి ఐకేరెడ్డి

సోన్, అక్టోబర్ 18: గత తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ గడపగడప కూ వెళ్లి ఓట్లను అభ్యర్థించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవదాయశాఖ మంత్రి, నిర్మల్ నియోజకవర్గ టీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ పట్టణంలోని దివ్యాగార్డెన్‌లో బుధవారం నిర్వహించిన నిర్మల్ మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో బూత్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి విజయం ఖాయమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే కాకుండా ఇవ్వని హామీని సైతం అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి తాను వస్తానని నాయకులు, కార్యకర్తలు పార్టీ కార్యక్రమాలపై ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో గ్రామాల్లో ప్రచారం చేయాలని కోరారు. ఎఫ్ఏసీఎస్ మాజీ చైర్మన్ రాంకిషన్‌రెడ్డి, నిర్మల్ ఎంపీపీ కొరిపెల్లి రామేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ నిర్మల్ కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, అల్లోల మురళీధర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గౌతంరెడ్డి, మహేశ్‌రెడ్డి, నాయకులు పాకాల రాంచందర్, చంద్రశేఖర్‌గౌడ్, పడకంటి రమేశ్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, సూరపు సాయన్న, గాండ్ల వీలాస్‌ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

ఆశీర్వదిస్తే.. అండగా ఉంటా..

బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

గుడిహత్నూర్, అక్టోబరు 18: బోథ్ నియోజక వర్గ ప్రజలు రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే.. అండగా ఉంటానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. గుడిహత్నూర్ మండలంలోని మన్నూర్, గురుజ గ్రామాల్లో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామంలో శ్రీరామ్, హనుమాన్ గుడిలో పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. గడపగడపకూ వెళ్లి వారితో ముచ్చటించారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి రెండు సార్లు గెలిపించారని, మూడో సారి కూడా కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. స్థానిక సర్పంచ్ సింధ మీనా, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కేంద్రె వెంకట్‌రావ్, ఎంపీటీసీ జ్ఞానేశ్వర్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జీ తిరుమల్‌గౌడ్, నాయకులు రాహుల్, భగవంత్, గజానంద్ గిత్తె, సచిన్, మాధవ్ కేంద్రె, తెలంగే మాధవ్, ససానే సిద్ధార్థ్, నరేశ్, గంగారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

మన్నూర్‌లో ప్రచారంలో పాల్గొన్న అనిల్ జాదవ్

మోసగాళ్లు వస్తున్నారు జాగ్రత్త..

● వారి మాయమాటలకు నమ్మవద్దు.. ● ఇంటి బిడ్డ అనిల్ జాదవ్ ను గెలిపించుకుందాం..
● బీఆర్ఎస్ బోథ్ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ జీ నగేశ్ ● ఇచ్చోడ మండల స్థాయి పార్టీ సమావేశం

ఇచ్చోడ, అక్టోబర్ 18 : ఎన్నికల వేళ గ్రామాల్లోకి మోసగాళ్లు వస్తున్నారని, వారి మాయమాటలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎంపీ నగేశ్ అన్నారు. మండల కేంద్రంలోని విఠల్ రెడ్డి ఫంక్షన్ గార్డెన్‌లో మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్నదన్నారు. మరోసారి గెలిపిస్తే మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రకారం రూ.400కే గ్యాస్ సిలిండర్, తెల్లరేషన్ కార్డుదారులకు సన్న బియ్యం, పింఛన్ రూ.5 వేలు, రైతుబంధు రూ.16 వేలు పెరుగుతుందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

నన్ను దీవించండి అభివృద్ధి చేస్తా

- అనిల్ జాదవ్, బోథ్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి

బోథ్ నియోజకవర్గంలో తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. బోథ్ నియోజకవర్గం బీఆర్ఎస్ అడ్డ అని, నాలుగు సార్లు బీఆర్ఎస్ అభ్యర్థులే గెలిచారని పేర్కొన్నారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతుబీమా, పింఛన్లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. మండలాధ్యక్షుడు ఏనుగు కృష్ణా రెడ్డి, ఎంపీపీ నిమ్మల ప్రీతం రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పాండు రంగ్, సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, ఎంపీటీసీలు సుభాష్, వెంకటేష్, శివా రెడ్డి, మండల మాజీ కన్వీనర్ మేహారాజ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కృష్ణ కుమార్, మాజీ ఎంపీపీ అరుణ్, బీఆర్ఎస్ నాయకులు అబిరాం, రమేశ్, అబ్దుల్, ఫరీద్, గణేశ్, గంగాధర్, కరీం, అజీమ్, ప్రవీన్, పాండు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు

అల్లరి

ALLARI

చెప్పుకోండి

1. సౌర వ్యవస్థలో అత్యంత బరువైన గ్రహం ఏది?
2. భారతదేశంలో అతిపెద్ద పరిశ్రమ ఏది?
3. భారతరత్న పొందిన మొదటి భారతీయ మహిళ ఎవరు?

పద్దెట్టి

కింద ఇచ్చిన పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో చూడండి.

Friendly

Ex : End

చెప్పండి చూ

కష్టాలు అనుభవించాక వచ్చే విజయాలు ఎంతో తృప్తినిస్తాయి.

● ఏపీజే అబ్దుల్ కలాం

ఇంగ్ లిష్లర్స్

Pad kid poured curd pulled cod.

ఉత్తమ విద్యార్థి

కథ

కొత్తపేట ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి 'ఉత్తమ విద్యార్థి పురస్కారం' ఇవ్వడం ఆనవాయితీ. అయితే, ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో రాజు, రాము.. ఇద్దరికీ మొదటి మార్కులు సమానంగా వచ్చాయి. ఎవరికి 'ఉత్తమ విద్యార్థి పురస్కారం' ఇవ్వాలనేది ప్రధానోపాధ్యాయుడు మాధవరావుకు అర్థం కాలేదు. దాంతో ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేశాడు. ''ఈ ఏడాది ఇద్దరు విద్యార్థులూ సమానంగా మార్కులు తెచ్చుకున్నారు. వారిలో ఎవరికి 'ఉత్తమ విద్యార్థి పురస్కారం' ఇవ్వాలనే విషయంపై ఒక నిర్ణయానికి వచ్చాను. అది ఏమిటంటే.. ఒక వారం రోజులు ఇద్దరు విద్యార్థులూ కూడా ఉదయం పల్లె ప్రకృతి వనంలో మొక్కలకు నీళ్లు పోయాలి. మధ్యాహ్నం వృద్ధాశ్రమంలో భోజన సేవలో పాల్గొనాలి. సాయంత్రం గ్రంథాలయాన్ని సందర్శించాలి. ఈ మూడు పనులూ క్రమం తప్పకుండా చేసిన వారిని 'ఉత్తమ విద్యార్థి'గా ఎంపిక చేద్దాం. ఈ విషయం వారి తల్లిదండ్రులకూ తెలియచేస్తాను!'' అన్నాడు. దానికి అందరూ ఏకీభవించారు. మాధవరావు ఈ విషయాన్ని రాజు, రాముతో పాటు వారి తల్లిదండ్రులకు తెలియచేశాడు. వారం గడిచింది. ఆ తర్వాత, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేశాడు మాధవరావు. ''మనం అనుకున్నట్లుగానే ఆ ఇద్దరు విద్యార్థులు మూడు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయితే, రాము మాత్రమే ఉత్తమ విద్యార్థి పురస్కారానికి అర్హత సాధించాడు!'' అని ప్రకటించాడు. ''ఇద్దరూ హాజరైతే.. రాము ఒక్కడే ఎలా అర్హత సాధించాడు సార్?'' కుతూహలంగా అడిగారు టీచర్లంతా. ''నేను మారుచేషంలో ఇద్దరినీ ప్రత్యక్షంగా పరిశీలించి ఈ నిర్ణయానికి వచ్చాను. మొదటగా వారంరోజులపాటు ఉదయంపూట తోటమాలి వేషంలో ప్రకృతి వనానికి వెళ్లాను. అక్కడ రాజు కాసేపు ఆటలు ఆడుకున్నాడు. రాము మాత్రం శ్రద్ధగా మొక్కలకు నీళ్లు పోశాడు. మధ్యాహ్నం వృద్ధుడి వేషంలో వృద్ధాశ్రమానికి వెళ్లాను. అక్కడ భోజనాల మధ్యలో కూర్చున్నాను. రాజు పిచ్చాపాటి మాటలతో గడిపాడు. రాము మాత్రం వృద్ధులకు భోజనాలు పెడుతూ, వారితో ప్రేమగా మాట్లాడుతూ గడిపాడు. సాయంత్రం అటెండర్ వేషంలో గ్రంథాలయానికి వెళ్లాను. రాజు సినిమా పత్రికలు చూస్తూ గడిపాడు. రాము మాత్రం పిజ్జాన గ్రంథాలు చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. బట్టీ పట్టి మార్కులు తెచ్చుకోవడం తెలివితేటలకు, విలువలకు కొలమానం కాదు. వృద్ధుల పట్ల ప్రేమ, పర్యావరణంపై బాధ్యత, పుస్తకాల్లోని సమాచారాన్ని విజ్ఞానం కోసం ఉపయోగించుకోవాలనే ఉత్సుకత.. ప్రతి విద్యార్థికీ ఉండాలి. అవి రాములో స్వతహాగానే ఉన్నాయని నేను ప్రత్యక్షంగా గమనించాను. కాబట్టి, ఈ ఏడాది రామును 'మన పాఠశాల ఉత్తమ విద్యార్థి'గా ప్రకటిస్తున్నాను'' అని మాధవరావు చిరునవ్వుతో చెప్పగానే.. ఉపాధ్యాయులంతా చప్పట్లు కొట్టారు.

● కయ్యూరు బాలసుబ్రమణ్యం